# పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం | 27 జూలై 2024 | పేజీలు 8


## కమ్యూనిటీ భాగస్వామ్యంతో..!
# టీబి నివారణ..
### మేడ్చల్ జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీదేవి..





**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,జూలై 26:** క్షయవ్యాధి నిర్మూలనలో కమ్యూనిటీ భాగస్వామ్యం ఎంతో అవసరమని మేడ్చల్ జిల్లా క్షయవ్యాధి నియత్రణ అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు.. చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆఫీసులో..! శుక్రవారం చర్లపల్లిలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు కాప్ర సర్కిల్ ఉన్న వివిధ మహిళా సంఘాల లీడర్స్‌కు కలిపి క్షయవ్యాధి గుర్తించే తీరుపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఎన్‌టిఈపి మరియు టీబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణా పొందిన వారంత తాము పనిచేస్తున్న ప్రదేశాల్లో మరియు నివాసం ఉంటున్న ఏరియాలో అలాగే బందువులలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు, ట్రీట్మెంట్ తీసుకోనెల ప్రోత్సహించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఇపి, టీబి అలెర్ట్ ఇండియా పతినిధులు పురుషోత్తం, రాజు పటేల్, కిషోర్, జ్యోతి, క్రిస్టోఫర్ పాల్గొన్నారు..

## బ్రాహ్మణ సంక్షేమానికి.. రూ.50 కోట్లు నిధులు మంజూరు..



- హర్షం వ్యక్తం చేసిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్..
- సూరారం కాలనీలోని వాసుదేవ ఆశ్రమంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు..

-2 లో

## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం
# దిశగా చర్యలు చేపట్టాలి..

### సచివాలయంలో ధరణిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
### సమీక్షలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి
### ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులపై చర్చ
### జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

-2లో




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ధరణిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సీఎస్ శాంతికుమారి, కోదండరెడ్డి, కె.కేశవరావు పాల్గొన్నారు. ధరణిలో సమస్యలు, మార్పులు - చేర్పులు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ధరణి సమస్యల పరిష్కారానికి లోతుగా అధ్యయనం చేయాలన్నారు. శాశ్వత పరిష్కారం చేపట్టాలని సూచించారు. సవరణల వల్ల కొత్త సమస్యలు రాకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులపై ప్రజాభిప్రాయం, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వారి అభిప్రాయాల మేరకు సమగ్ర చట్టం తేవాలన్నారు. అవసరమైతే అసెంబ్లీలో ధరణిపై చర్చ చేపడదామన్నారు.

-2 లో

## హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలనే
# భారీగా నిధులిచ్చాం



- గ్రేటర్ అభివృద్ధికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించినట్లు వెల్లడి
- హైదరాబాద్ సురక్షితంగా ఉండాలని తాము కోరుకుంటున్నామని వ్యాఖ్య
- మెట్రోకు నిధులుచ్చామన్న జగ్గారెడ్డి

-2 లో

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలని కోరుకుంటూ తెలంగాణ బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిన్న కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో ప్రజా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర అభివృద్ధికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించినట్లు చెప్పారు.



## ఇవిగో... ఈ విజ్ఞప్తులు
# మీకు పంపిస్తున్నాను

### రేవంత్ కార్యాలయానికి హరీశ్ రావు ట్వీట్

- రుణమాఫీ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభించడంతో కొత్త సమస్యలు వచ్చాయన్న హరీశ్ రావు
- 7 నెలల వడ్డీని చెల్లించాకే రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని ఆగ్రహం
- మెదక్ జిల్లాలో రూ.9 వేలు వడ్డీ కట్టించుకున్నాకే రుణమాఫీ చేశారన్న హరీశ్ రావు

# బ్రాహ్మణ సంక్షేమానికి.. రూ.50 కోట్లు నిధులు మంజూరు..

## హర్షం వ్యక్తం చేసిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్..

## సూరారం కాలలోని వాసుదేవ ఆశ్రమంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు..

**జీడిమెట్ల, పెన్ పవర్, జూలై 26:** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయింపుపై శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు.. ఈ బడ్జెట్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు కేటాయించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం తరపున సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు..తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని పత్రికల ద్వారా తెలుసుకున్న సందర్భంగా శుక్రవారం సూరారం కాలలోని వాసుదేవ ఆశ్రమంలో కృష్ణమోహన్ పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..! తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను నమ్ముకొని అప్పులు చేసి తమ పిల్లలను విదేశీ విద్య కోసం విదేశాలకు పంపించి సంవత్సర కాలంగా టీబిఎస్పీ నుండి చేయూత కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు మరియు బెస్ట్ స్కీం కింద దరఖాస్తు చేసుకున్న సుమారు వేయి కుటుంబాలకు కలిపి 50 కోట్ల రూపాయలు



కేటాయుంచడం వలన ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణ కుటుంబాలకు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఊరట.

గత ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు ఏటా 100 కోట్లు నిధులు కేటాయించారని..! అయితే ప్రస్తుత ప్రభుత్వం కూడా 100 కోట్లు నిధులు కేటాయిస్తుందని ఆశించామని కృష్ణమోహన్ అన్నారు.. కానీ గత సంవత్సర కాలంగా మానసిక వేదనతో గురవుతున్న కుటుంబాలకు ఊరట కల్పించే విధంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం యాబై కోట్లు కేటాయించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.. త్వరితగతిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు చైర్మన్, ఇతర కార్యవర్గంతో పాటు జిల్లాకు ఒక ప్రతినిధిని నియమించి బ్రాహ్మణుల సంక్షేమానికి మరింత కట్టుబడాలి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఈ నిధుల కేటాయింపులో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కకు, సహకరించిన బ్రాహ్మణ సంఘం నాయకులకు పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, హనుమంతరాయ శర్మ, సుబ్రహ్మణ్యస్వామి, జనమంచి శశికుమార్ శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, సాయిరాం, వెంకటరమణా చార్యులు, కోటేశ్వర్ రావు, ప్రభృతులు పాల్గొన్నారు..

# హైదరాబాద్ సేఫ్‌గా ఉండాలనే భారీగా నిధులిచ్చాం

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ సురక్షితంగా ఉండాలని తాము కోరుకుంటున్నామన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, మెట్రోలకు, హైడ్రాకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. వ్యూహాత్మకంగానే జంటనగరాల అభివృద్ధికి నిధులు ఇచ్చారని వెల్లడించారు. హైదరాబాద్‌లో వర్షాలు వస్తే కేసీఆర్ హయాంలో ఫామ్ హౌస్‌లో కూర్చొని మొసలి కన్నీరు పెట్టారని విమర్శించారు. పిట్ట కథలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట అని ధ్వజమెత్తారు. నిన్నటి బడ్జెట్ వాస్తవానికి దగ్గరగా ఉందన్నారు. కేసీఆర్ హుస్సేన్ సాగర్ నీళ్లను కొబ్బరి నీళ్ల చేస్తా... మూసి నదిలో ఈతకొట్టేలా చేస్తానని ప్రగల్భాలు పలికారని విమర్శించారు. పాతబస్తీలో మౌలిక వసతులు లేవని విమర్శించారు. మెట్రో విస్తరణకు నిధులు ఇచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతంతో పాటు భాగ్యనగరానికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క బడ్జెట్ చదువుతుంటే కేసీఆర్ బయటకు వచ్చి విమర్శలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసీఆర్ పదేళ్ల కాలంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములు అమ్మడం పైన... అప్పులు చేయడంపైనా ఫోకస్ చేశారని విమర్శించారు. ఎవరైనా భూములు అమ్మాలన్నా... అప్పులు చేయాలన్నా... ఆయన వద్ద నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు.

# ఇవిగో... ఈ విజ్ఞప్తులు మీకు పంపిస్తున్నాను

**హైదరాబాద్ పెన్ పవర్:**రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వడ్డీ చెల్లించాకే రుణమాఫీ చేస్తామని రైతులకు వేధింపులు వస్తున్నాయని, తన దృష్టికి వచ్చిన విజ్ఞప్తులను మీకు పంపిస్తున్నానంటూ రేవంత్ రెడ్డి కార్యాలయాన్ని ట్యాగ్ చేస్తూ ఆయన ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామన్న మాట తప్పి, 7 నెలల తర్వాత ఆ ప్రక్రియను ప్రారంభించడం వల్ల రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ముందుగా 7 నెలల వడ్డీ చెల్లించాకే, రుణమాఫీ చేస్తామని బ్యాంకర్లు వేధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ దేవుడెరుగు... వడ్డీ చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సి వస్తుందని రైతులు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, డిసెంబర్ నుంచి జులై దాకా వడ్డీని తామే భరిస్తామనీ, రైతుల నుంచి వసూలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలానికి చెందిన ఒక రైతు క్రాప్ లోన్‌ను... రూ.9000 వడ్డీని కట్టించుకున్నాకే బ్యాంకు అధికారులు క్లోజ్ చేశారని ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలానికి చెందిన రైతులకూ ఇదే పరిస్థితి ఎదురైందన్నారు. తనకు రైతులు పంపిన విజ్ఞప్తులను మీ పరిశీలనకు పంపుతున్నాను. పరిష్కరించాలని కోరుతున్నానని తెలంగాణ సీఎంవోకు ట్యాగ్ చేశారు.

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి..

**జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం**

జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సమావేశంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్‌పై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విధివిధానాలపై చర్చించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు

చేయాలని నిర్ణయించారు. 33 జిల్లాల్లో ఎల్ఆర్ఎస్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను భట్టివిక్రమార్క ఆదేశించారు.

# ఘనంగా కార్గిల్ విజయ దివాస్..

## వీర సైనికులను స్మరించుకున్న భాజపా నేతలు..



**దుండిగల్, పెన్ పవర్, జూలై 26:** నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర సైనికుల విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ దివాస్ నిర్వహించారు.. వారి సేవలను స్మరించుకొని నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ మరియు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని కార్గిల్ జిల్లాలో దాస్, బతాలిక్ ప్రాంతాలలో పాకిస్తాన్ సైనికులు దొంగ చాటుగా భారత్ నియంత్రణలో ఉన్న భూభాగంలోకి చొరబడి భారత సైనిక స్థావరాలను ఆక్రమించుకున్నారు.. దాదాపు 18000 అడుగులకు పైబడిన ఎత్తులో మంచు కురుస్తున్న ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ఉన్నప్పటికీ కూడా భారత్ బలగాలు మే 03 1999 , నుండి జులై 26 1999 వరకు దాదాపు మూడు నెలలు మన శత్రు దేశపైన పోరాడి ఆక్రమిత భూభాగాలన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకొని విజయం సాధించాయి.. ఈ యుద్ధంలో దాదాపు 527 మంది వీరమరణం పొందితే..! దాదాపు 1400 మంది సైనికులు గాయాల పాలయ్యారు.. ఈ సంఘటన జరిగి అప్పుడే 25 సంవత్సరాలు పూర్తవుతుందని ఇప్పటికీ ఎప్పటికీ భారత సైనికుల త్యాగాలను ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి , కార్యదర్శి చంద్రమౌళి, అధికార ప్రతినిధి చక్రధర్, పార్లమెంట్ కో-న్వీనర్ ఎంఆర్ఎస్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సచిన్ , శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి కౌశిక్ , సతీష్ , లీగల్ సెల్ అధ్యక్షుడు శేషారావు, ఓ బి సి కార్యదర్శి రవి యాదవ్ , బిల్డర్ సెల్ అధ్యక్షుడు పద్మ ప్రసాద్ , బీజేవైఎం ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మహిళా మోర్చా ప్రెసిడెంట్ గాజుల సుజాత భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మీ రేవంతన్నగా మీకోసం నేను అండగా ఉన్నాను... నిరసనలు వద్దు: తెలంగాణ సీఎం

**నిరుద్యోగులు మంత్రులు, అధికారులను కలవాలని సూచన**

**తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకమన్న రేవంత్ రెడ్డి**

**బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చామన్న ముఖ్యమంత్రి**



**హైదరాబాద్ పెన్ పవర్:**నిరుద్యోగులు నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదని, మంత్రులు, ఉన్నతాధికారులను కలవాలని, మీ రేవంతన్నగా మీ కోసం నేను అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకంగా మారిందన్నారు. నిరుద్యోగులు పదేళ్లు ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూశారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల ఆలోచనలు వినడమే తమ ప్రభుత్వ విధానమన్నారు.

పాసింగ్ ఔట్ పరేడ్ పూర్తి చేసుకున్న వారందరికీ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ క్షణంలో మీ తల్లిదండ్రుల గుండె ఉప్పొంగుతుందన్నారు. అగ్నిమాపక శాఖ అంటే జీతం కోసం చేసే ఉద్యోగం కాదని... విపత్తును జయించే సామాజిక బాధ్యత అన్నారు.

గ్రామాల్లో యువత తల్లిదండ్రులను సరిగ్గా చూడటం లేదని తన దృష్టికి వస్తోందని, దయచేసి మీకు రెక్కలు వచ్చాక కుటుంబాన్ని విడిచిపెట్టి వెళ్లవద్దని కోరుతున్నానని సూచించారు.

# ట్రాఫిక్ పోలీస్‌ను సత్కరించిన.. పర్యావరణ ప్రేమికుడు..

**సూరారం ఎక్స్ రోడ్డులో విధులు నిర్వర్తిస్తున్న శివకుమార్‌ను రవిందర్ ముదిరాజ్ సత్కారం..**



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూలై 26:** ఎంతో ఓపికతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూ,ప్రమాదాలు జరుగకుండా చూస్తున్న ఓ ట్రాఫిక్ పోలీసును సామాజిక కార్యకర్త, ఘనంగా సన్మానించారు.. పర్యావరణ ప్రేమికుడు కోలా రవిందర్ ముదిరాజ్ జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించే శివకుమార్‌ను రవిందర్ శుక్రవారం శాలువాతో సత్కరించారు.. సూరారం చౌరస్తాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూ సిగ్నల్స్ ఉన్నా లేకున్నా ఎండలో వానలో తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఒక సంవత్సరం కాంట్రాక్టు ఉద్యోగం పూర్తి చేసుకొని వెళ్లిపోతున్న సందర్భంగా డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ వారు అతని ఘనంగా సన్మానించారు.. ఇటువంటి ఉద్యోగులను ప్రోత్సహించినట్లయితే భవిష్యత్తులో పోలీస్ డిపార్ట్మెంట్కు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త శ్రీ కోల రవీందర్ ముదిరాజు తెలియజేశారు..

# సెర్చ్ జీపీటీ... గూగుల్ కు పోటీగా కొత్త సెర్చ్ ఇంజిన్ వస్తోంది!

**చాట్ జీపీటీతో సంచలనం సృష్టించిన ఓపెన్ ఏఐ**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో టెక్ విప్లవం**

**ఇప్పుడు సెర్చ్ జీపీటీతో గూగుల్ ఆధిపత్యానికి సవాల్**




**హైదరాబాద్ పెన్ పవర్:**చాట్ బాట్ కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను జోడించి విప్లవాత్మక రీతిలో చాట్ జీపీటీ రూపొందించిన టెక్ సంస్థ ఓపెన్ ఏఐ ఇప్పుడు సరికొత్త సెర్చ్ ఇంజిన్ ను తీసుకువస్తోంది. దీనిపేరు సెర్చ్ జీపీటీ. సెర్చ్ ఇంజిన్ రంగంలో తిరుగులేని స్థానాన్ని ఆక్రమించిన గూగుల్ ను సవాల్ చేస్తూ ఓపెన్ ఏఐ ఈ నూతన సెర్చ్ ఇంజిన్ ను ప్రకటించింది. ప్రస్తుతానికి సెర్చ్ జీపీటీ అభివృద్ధి దశలో ఉంది. పరిమితస్థాయిలో యూజర్లతోనూ, పబ్లిషర్లతోనూ దీనిని పరీక్షిస్తున్నారు. సెర్చ్ జీపీటీ సాయంతో రియల్ టైమ్ డేటా యూజర్ల ముందు ప్రత్యక్షమవుతుందని ఓపెన్ ఏఐ చెబుతోంది. సెర్చ్ జీపీటీలో ఏదైనా అంశం గురించి టైప్ చేస్తే... దానికి సంబంధించిన సమాచారంతో పాటు ఆ కంటెంట్ మూలాధారమైన వనరుల లింక్ లు కూడా స్క్రీన్ పై దర్శనమిస్తాయి. యూజర్ల నుంచి వచ్చే అనుబంధ ప్రశ్నలకు కూడా సెర్చ్ జీపీటీ సమాధానమిస్తుంది.

## మీ ఇంట్లో తులసి మొక్క ఎండిపోయిందా... అయితే ఇలా చేయండి...



**హైదరాబాద్ పెన్ పవర్:** హిందూ మతంలో తులసి మొక్కకు చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి హిందూ ఇంటి ప్రాంగణంలో ఖచ్చితంగా తులసి మొక్క ఉంటుంది. అంతే కాదు తులసి మొక్కను అమ్మవారిగా భావించి పూజిస్తారు. ప్రతిరోజు ఉదయం నీరు పోస్తారు.ఒక్కోసారి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ మొక్కలు ఎండిపోతాయి. కాబట్టి ఈ రోజు మనం మీ ఎండిన తులసికి జీవం పోసి పచ్చగా మార్చే హెూం రెమెడీని తెలుసుకుందాం...

మీ వంటగదిలోని మసాలా దినుసుల్లో ఉండే ఓ మసాలా.. తులసి మొక్కకు కొత్త జీవితాన్ని ఇస్తుంది. ఈ మసాలా అనేక ఆయుర్వేద ఔషధాలతో పాటు ప్రతి కూరగాయలు ఆహారంలో ఉపయోగించబడుతుంది. ఈ సుగంధ ద్రవ్యం పేరు పసుపు. పసుపును సాధారణంగా కూరలు, పప్పు చేసినప్పుడు మనం వాడుతుంటాం. పసుపు వంటకు రుచితో పాటు.. మనకు ఆరోగ్యం కూడా అందిస్తుంది. అయితు ఇది మొక్కలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మొక్క ఎదుగుదలకు పసుపు ఎంతో మేలు చేస్తుంది. మొక్క నేల ఎండిపోతుంటే, పసుపు పొడిని జోడించండి. దీని వల్ల నేల సారవంతంగా మారుతుంది. ఎండిపోయిన తులసి మొక్క మొదట్లో పసుపు కలిపితే మళ్లీ ఆకుపచ్చగా చిగురు వస్తుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. పసుపు మొక్కలకు క్రిమి సంహారిణిగా పనిచేస్తుంది. తులసి మొక్కలో పురుగులు ఉంటే పసుపు వేయాలి. వేసవి కాలంలో తులసి మొక్కలపై చీమలు దాడి చేస్తాయి. కాబట్టి పసుపును ఉపయోగించడం ద్వారా మొక్కను రక్షించవచ్చు. మీరు దాని ఆకులపై పసుపు నీటిని పిచికారీ చేయవచ్చు . మూలాలకు పసుపు పొడిని జోడించవచ్చు. దీంతో చీమలు పారిపోతాయి. మీ మొక్కలు కూడా కాపాడుకోవచ్చు.


## హైదరాబాద్‌లో ఆది, సోమవారం వైన్స్ షాపులు బంద్..ఎందుకంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** మందు ప్రియులకు బ్యాడ్ న్యూస్.. హైదరాబాద్ నగరంలో ఆది, సోమవారాల్లో వైన్స్ షాపులు బంద్ కానున్నాయి. మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హెూటళు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపులు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎల్లుండి జూలై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు వైన్స్ షాపులన్నీ మూసివేయబడతాయి. సౌత్ ఈస్ట్ జోన్‌లో చాంద్రాయణగుట్ట , బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 6 గంటలనుంచి 24 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయబడతాయి. సౌత్ జోన్‌లో చార్మినార్, కమాటిపుర, హుస్సేనీ ఆలం, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, చైటినాక, షాలి బండ , మీర్‌చౌక్ ప్రాంతాల్లో జూలై 28 ఉదయం 6 గంటలనుంచి రెండు రోజుల పాటు కల్లు, వైన్ షాపులు, హెూటళ్లు, రెస్టారెంట్లను , క్లబ్బులు , మద్యం విక్రయించే లేదా అందించే ఇతర సంస్థలు మూసివేయబడతాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కార్గిల్ యుద్ధ సమయంలో ఓ సామాన్యుడిలా సైనికుల మధ్య ఉన్నా: ప్రధాని నరేంద్ర మోదీ

- **25వ కార్గిల్ విజయ్ దివస్**
- **ద్రాస్ సెక్టార్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ**
- **నాడు సైనికుల ప్రాణత్యాగాలు తన మదిలో నిలిచిపోయాయని వెల్లడి**





**హైదరాబాద్ పెన్ పవర్:** 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ లఢఖ్ లోని ద్రాస్ సెక్టార్ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్గిల్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... నాడు కార్గిల్ యుద్ధ సమయంలో ఓ సామాన్యుడిలా సైనికుల మధ్య ఉన్నానని వెల్లడించారు. దేశం కోసం సైనికులు చేసిన వీరోచిత పోరాటం తన మదిలో నిలిచిపోయిందని అన్నారు. “లఢఖ్ కార్గిల్ యుద్ధానికి సాక్షిగా నిలుస్తుంది. అమరవీరుల త్యాగాలకు గుర్తుగా జులై 26వ తేదీని కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటున్నాం. దేశం కోసం సైనికులు చేసిన త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయి. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. వీర సైనికుల త్యాగాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. కార్గిల్ విజయం ఏ ప్రభుత్వానిదీ కాదు... ఏ ఒక్క దళానికో చెందినది కాదు... కార్గిల్ విజయం దేశానిది.

జమ్మూ కశ్మీర్ ఇప్పుడు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. కశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్ కోసం ఎదురుచూస్తున్నారు. మౌలిక వసతులు, పర్యాటక రంగం వేగంగా పుంజుకుంటున్నాయి. కశ్మీర్ లో దశాబ్దాల తర్వాత సినిమా హాళ్లు తెరుచుకున్నాయి.

అటు, పాకిస్థాన్ గత అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు. శాంతి కోసం భారత్ ప్రయత్నిస్తే... పాకిస్థాన్ తన నిజస్వరూపం బయటపెట్టుకుంది. అయితే ధర్మం ముందు అధర్మం, ఉగ్రవాదం రెండూ ఓడిపోయాయి. పాకిస్థాన్ తన దుస్సాహసానికి తగిన మూల్యం చెల్లించుకుంది” అని వివరించారు.

# ఒలింపిక్ క్రీడల వేళ.. పారిస్‌లో రైళ్లు మొత్తం బంద్ .. క్రీడాకారులకు ఇబ్బందులు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న వేళ ఫ్రాన్స్ లో అన్ని రైళ్లు నిలిచిపోయాయి. ఒలింపిక్స్ క్రీడలు కొన్ని గంటల్లో ప్రారంభం అవుతాయన్న సమయంలో గురువారం (జూలై 25,2024 ) అర్ధరాత్రి రైల్వే వ్యవస్థకు చెందిన కేబుల్ సిస్టమ్ మొత్తం కాలిపోయింది. దీంతో రైళ్ల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఒలింపిక్స్ లో పాల్గొనేందుకు దేశ విదేశాలనుంచి వచ్చిన క్రీడాకారులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడ్డారు. అయితే క్రీడాకారులు, ఫ్రాన్స్ ప్రజలకు ప్రత్యామ్నాయంగా రవాణా ఏర్పాట్లు చేసినట్లు అక్కడి ప్రభుత్వ అధికారులు చెప్పారు.


పారిస్?లో శుక్రవారం జూలై26, 2024న పారిస్ లో ఒలింపిక్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సమయంలోనే పారిస్ లోని హైస్పీడ్ రైల్వే వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. ఫ్రెంచ్ రైల్వే కంపెనీSNCF, దాని TGVనెట్ వర్క్ కు సంబంధించి కేబుల్ వ్యవస్థ దగ్ధమైంది. కేబుల్ వ్యవస్థ కాలిపోవడానికి కారణాలు ఇంకా తెలిసిరాలేదని అక్కడి అధికారులు చెబుతున్నారు. ఇది ఒక దుశ్చర్యగా భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో రైళ్లన్ని ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ఒలింపిక్స్ క్రీడల ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు రైల్వే కేబుల్ వ్యవస్థ కాలిపోవడం పలు అనుమానాలకు దారితీసింది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు ఫ్రాన్స్ నేషనల్ పోలీసులు తెలిపారు. అట్లాంటిక్, ఫ్రాన్స్ కు ఉత్తర, తూర్పుమార్గాల్లో ఫ్రెంచ్ రైల్వే కంపెనీ దాని TGV నెట్ వర్క్ కేబుల్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమయ్యింది. రద్దీగా ఉంటే ఫ్రెంచి పశ్చిమ మార్గంలో భారీ అగ్ని ప్రమాదం జరిగినట్లు ఫ్రెంచ్ మీడియా సంస్థలు వెల్లడించాయి.

రైల్వే నెట్ వర్క్ వ్యవస్థ ధ్వంసంపై ఫ్రాన్స్ మంత్రులు స్పందించారు. ఒలింపిక్స్ క్రీడలకు కొన్ని గంటల ముందు జరిగిన ఈ సంఘటనపై ప్రభుత్వ అధికారులు తీవ్రంగా ఖండించారు. అయితే ఈ ఘటనకు క్రీడలకు లింక్ ఉన్నట్లు స్పష్టత ఇవ్వలేదు. ఏం జరిగిందో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు జాతీయ పోలీసులు చెప్పారు. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు జరుగుతుందన్నారు. అయితే రైళ్ల రాకపోకలకు అంతరాయం కారణంగా ప్రయాణికులు, క్రీడాకారులు ఇబ్బంది పడకుండా అధికారులు కృషి చేస్తున్నారని ఫ్రాన్స్ క్రీడల మంత్రి అమేలీ ఔడియా కాస్టెరా చెప్పారు. ఒలింపిక్స్ కోసం వచ్చిన ప్రతినిధులను ఈవెంట్ ప్రదేశానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# జో బైడెన్ మానసిక ఆరోగ్యం గురించి వైట్ హౌస్ డాక్టర్ ఏమన్నారంటే...!

## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మానసిక ఆరోగ్యంపై సందేహాలు
## మతిమరపు, అయోమయంతో పలుమార్లు ఇబ్బందిపడిన బైడెన్
## బైడెన్ మెదడుకు వచ్చిన ధోకా ఏమీలేదన్న డాక్టర్



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మానసిక ఆరోగ్యంపై ఎప్పటినుంచో సందేహాలు ఉన్నాయి. ఒకరి పేరుకు బదులు మరొకరి పేరు పలకడం, ఎగ్జిట్ ఒకవైపు ఉంటే మరోవైపు వెళ్లడం, భార్య అనుకుని మరో మహిళను ముద్దాడబోవడం...

ఇలాంటివి చాలా ఘటనలు బైడెన్ ఆరోగ్యంపై విమర్శలకు దారితీశాయి. వయసు 81 సంవత్సరాలు కాబట్టి మతిమరపు, అయోమయం సహజమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నా, అమెరికా అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి కాబట్టి అది చాలా ప్రమాదకరం అని విమర్శకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో, అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ డాక్టర్ ఒకరు ఆసక్తికర అంశం వెల్లడించారు.

డాక్టర్ కెవిన్ ఓ కానర్ దీనిపై న్యూయార్క్ పోస్ట్ పత్రికతో మాట్లాడారు. బైడెన్ మెదడుకు వచ్చిన ధోకా ఏమీలేదని, ఆయన మానసిక ఆరోగ్యం దివ్యంగా ఉందని

ఓ ప్రశ్నకు బదులిచ్చారు. చాలామంది అంటున్నట్టుగా ఆయనకు పార్కిన్సన్ వ్యాధికి సంబంధించిన ఎలాంటి సమస్యా లేదని స్పష్టం చేశారు. పదవీకాలం ముగిసేనాటికి ఆయన ఆరోగ్యంలో గణనీయమైన మార్పులు ఏమీ ఉండకపోవచ్చని డాక్టర్ కెవిన్ ఓ కానర్ తెలిపారు. బైడెన్ ఇటీవలే అమెరికా అధ్యక్ష రేసు నుంచి అనూహ్య రీతిలో వైదొలగడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# విజయసాయిరెడ్డి, సుభాష్‌రెడ్డిపై రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి శాంతి భర్త మదన్‌మోహన్ ఫిర్యాదు

- నాలుగు పేజీల లేఖ పంపిన మదన్‌మోహన్
- అధికారాన్ని, ధన, కండబలాన్ని ఉపయోగించి తన భార్యను లోబరుచుకున్నారని ఆరోపణ
- విజయసాయి, సుభాష్‌రెడ్డికి డీఎన్‌ఏ పరీక్ష నిర్వహించాలని డిమాండ్
- వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని అభ్యర్థన




**హైదరాబాద్ పెన్ పవర్:**దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి, ఆమె భర్త మదన్‌మోహన్ వివాదం రాష్ట్రపతికి చేరింది. మొన్న ఢిల్లీ వెళ్లిన మదన్‌మోహన్.. నిన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌లకు లేఖల ద్వారా ఫిర్యాదు చేశారు. అగ్రకులానికి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ప్రభుత్వ మాజీ న్యాయవాది సుభాష్‌రెడ్డి తమ అధికార, ధన, కండబలాన్ని ఉపయోగించి తన భార్యను లోబరుచుకొని ఆమెతో సంబంధం పెట్టుకొని చట్ట వ్యతిరేకంగా బిడ్డను కన్నారని ఆరోపిస్తూ నాలుగు పేజీల లేఖను వారికి పంపారు. తన భార్యతో సంబంధం పెట్టుకోవడం ద్వారా ఎస్టీగా తన హక్కులను హరించారని మదన్‌మోహన్ ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. తన వైవాహిక జీవితాన్ని విచ్ఛిన్నం చేయడం ద్వారా తన హక్కులను హరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, వారికి డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి తన భార్యకు పుట్టిన బిడ్డకు తండ్రెవరో తేల్చాలని డిమాండ్ చేశారు.

వారి అక్రమ సంబంధాన్ని బయటపెట్టిన తనను చంపుతామని కొందరు బెదిరిస్తున్నారని, తన భార్య శాంతి కూడా తనను బెదిరిస్తోందని మదన్ ఆరోపించారు. ఆమెకు బ్యూరోక్రాట్లతోపాటు అసాంఘిక శక్తులతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. తన భార్య, విజయసాయిరెడ్డి, సుభాష్‌రెడ్డి ముగ్గురూ తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఉంటున్నారని, కాబట్టి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అధికారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు ఉందని, కాబట్టి ఆ మేరకు ఆదేశాలు జారీ చేయాలని మదన్‌మోహన్ ఆ లేఖలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కోరారు.

# ఢిల్లీ మెట్రో రైళ్లలో రీల్స్.. 1600 మందిపై కేసు

- గతేడాదితో పోలిస్తే పెరిగిన కేసుల సంఖ్య
- రోజుకు 67 లక్షల మంది ప్రయాణిస్తున్నప్పుడు ఇలాంటి వాటిపై పర్యవేక్షణ కష్టమవుతుందన్న ఢిల్లీ మెట్రో
- ముమ్మందు ఇలాంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏప్రిల్–జూన్ మధ్య ఢిల్లీ మెట్రో రైలులో రీల్స్ చేస్తూ ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన దాదాపు 1600 మందిపై కేసులు నమోదు చేసినట్టు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఇది మూడు శాతం అధికమని పేర్కొంది. రైలులో తినడం, కింద కూర్చుని న్యూసెన్స్ చేయడం వంటి నేరాలు కూడా ఇందులో ఉన్నట్టు తెలిపింది. మెట్రో రైల్వేల చట్టం ప్రకారం 1,647 మందిపై కేసులు నమోదైనట్టు వివరించింది.

గతేడాది ఇదే సమయంలో 1600 కేసులు నమోదయ్యాయని పేర్కొంది. రైలులో న్యూసెన్స్ చేసిన 610 మందికి ఏప్రిల్‌లోను, 518 మందికి మేలోను, 519 మందికి జూన్‌లోనూ జరిమానాలు విధించినట్టు డీఎంఆర్‌సీ తెలిపింది. మెట్రో రైలు పరిసరాల్లో ముమ్మందు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. మెట్రోల్లో రోజూ 67 లక్షల మంది ప్రయాణిస్తున్నప్పుడు ఇలాంటి వాటిపై పర్యవేక్షణ కష్టమవుతుందని పేర్కొన్నారు. మెట్రో ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారానే తెలుసుకుంటున్నట్టు చెప్పారు.

# టైం అంటే ఇదే : నకిలీ పాస్ పోర్ట్.. 30 ఏళ్ల తర్వాత దొరికాడు




**హైదరాబాద్ పెన్ పవర్:** సరిగ్గా 30 ఏళ్ల క్రితం మార్చి 7, 1994న ఫోర్జరీ సంతకాలతో పాస్ పోర్టు పొందిన వ్యక్తిని కేరళలోని కాయంకుళం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. కాయంకుళంలోని పరంబిల్ హౌస్కు చెందిన షాహిల్ హమీద్ అనే వ్యక్తి 30 ఏళ్ల క్రితం పై అధికారుల సంతకం ఫోర్జరీ చేసి పాస్ పోర్టు పొందాడు. ఆ సమయంలో ఫోర్జరీని గుర్తించిన కొచ్చి పాస్ పోర్టు అధికారి హమీద్ పై కాయంకుళం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చారు.

కానీ అప్పటికే హమీద్ విదేశాలకు పారిపోయాడు. తర్వాత పోలీసులు కూడా కేసును మర్చిపోయారు. కాగా ఇటీవలే విదేశాల నుంచి స్వగ్రామానికి తిరిగి వచ్చిన హమీద్ తన సాధారణ జీవితం గడుపుతున్నాడు. తాజాగా జిల్లా ఎస్పీ చైత్ర తెరాస జాన్ పెండింగ్ కేసుల పరిష్కారానికి లాంగ్ పెండిగ్ వారెంట్ పేరుతో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. అందులో భాగంగా 30 ఏళ్ల కిందటి ఎఫ్ఐఆర్ ఓపెన్ చేసిన పోలీసులు ఇంటికి వెళ్లగా హమీద్ వారికి చిక్కాడు. తన మీద కేసు ఉన్న విషయం తానే మర్చిపోయానని.. 30 ఏళ్ల తర్వాత పోలీసులు ఇంటికి వచ్చి అరెస్ట్ చేయడం షాక్ కు గురిచేసిందని ఈ సందర్భంగా హమీద్ తెలిపాడు. పోలీసు బృందంలో కాయంకుళం డివైఎస్పి బాబుకుట్టన్ , ఎస్ఐలు రతీష్ బాబు, అరుణ్ షా, నీసామ్, సివిల్ పోలీసు అధికారులు సాజు, అఖిల్ ఎస్, ఆనంద్, షాన్, గోపకుమార్, అన్వాద్, అను, హరీస్ ఉన్నారు. హమీద్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని వారు తెలిపారు.

# వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే మీ కిచెన్ మెరుస్తుంది...చూస్తే వావ్ అనాల్సిందే...!

**హైదరాబాద్ పెన్ పవర్:**మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి. వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే మీ కిచెన్ మెరుస్తుంది.. చూస్తే వావ్ అనాల్సిందే..!

వంటగదిలో అనేక రకాల పాత్రలు ఉపయోగిస్తుంటారు. కళాయి, పెద్ద పెద్ద గిన్నెలు ఇలా అనే ఆయా వంటల కోసం అనేక రకాల పాత్రలను వాడుతుంటాం.. ఇక వంట చేసే క్రమంలో పాత్రలు మాడిపోవడం సహజంగానే జరుగుతూ ఉంటుంది. పాత్రలు మాడిపోవడం వల్ల నల్లగా మారుతుంటాయి. మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు



తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి.

మీ వంటింట్లో మాడగొట్టిన వంటపాత్రలను తిరిగి కొత్తవిగా చూడాలనుకుంటే ఈ టిప్స్ మీకు సహాయపడతాయి. ఇందుకోసం మీరు మీ ఇంట్లో ఉన్న ఖాళీ మందు పన్నీలు అంటే వాడేసిన మందు బిళ్లల అట్టలు .. ఇవి ఉంటే చాలు. వాడేసిన మందుల పన్నీలను పరేయకుండా నిల్వ చేసుకుంటే సరిపోతుంది. ఎందుకంటే ఖాళీ మెడిసిన్ రేపర్లు మీ వంటగది పనిని సులభతరం చేస్తాయి. వంట చేస్తుండగా మాడిపోయిన కడాయి, పాన్ మునుపటిలా మెరవాలంటే.. ముందుగా దానిపై ఉప్పు, లేదా తినే సోడా వేయండి.. ఇప్పుడు దానిపై కొద్దిగా వేడినీరు పోయాలి. ఇప్పుడు మెడిసిన్ రేపర్ సహాయంతో 2 నుంచి -4 నిమిషాలు రుద్దండి. ఈ ట్రిక్ వాడకంతో మీ వంటింట్లోని తవా, లేదంటే పాన్ మునుపెన్నడూ లేని విధంగా మెరుస్తుంది.

అలాగే, కత్తెరకు పదును పెట్టండి.. మొండిబారిన కత్తెర అంచులకు పదును పెట్టేందుకు కూడా మెడిసిన్ కవర్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉపయోగించే కత్తెర అంచు మెడిసిన్ కవర్ సహాయంతో పదును పెట్టవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక రేపర్ తీసుకోవాలి. అదే మొండిబారిన కత్తెరతో చిన్న చిన్న ముక్కలుగా కట్ చేస్తూ ఉండాలి. దీన్ని కనీసం రెండు నుండి మూడు నిమిషాల పాటు చేస్తూ ఉంటే..కత్తెర అంచు చాలా పదునుగా మారుతుంది...

మీరు మిక్సర్ గ్రైండర్ బ్లేడ్‌లను మెడిసిన్ రేపర్‌తో పదును పెట్టవచ్చు. దీని కోసం ముందుగా కత్తెరతో మెడిసిన్ రేపర్ చిన్న ముక్కలను కత్తిరించుకోవాలి. ఆ తర్వాత ముక్కలన్నీ ఒక మిక్సీ జార్‌లో వేసి రెండు నిమిషాలపాటు తిప్పాలి. ఈ ట్రిక్ సహాయంతో, మిక్సర్ బ్లేడ్ అంచు పదునుగా మారుతుంది....

## ఇండియా దగ్గుమందు టానిక్‌లు ఇంత డేంజరా? : 141మంది చిన్నారులు చనిపోయిండ్రు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఇండియాలో తయారు చేసిన కాఫ్ సిరప్ లు 141 మంది ప్రాణాలను బలితీసుకున్నాయి. గతకొన్ని సంవత్సరాలుగా 100కు పైగా కంపెనీలు చిన్న పిల్లల దగ్గుమందు టానిక్ లను ప్రపంచవ్యాప్తంగా సేల్ చేస్తున్నాయి. ఇండియాలో 100కు పైగా ఫార్మా కంపెనీలు ఔషదాలు అంటూ.. విషాన్ని అమ్ముతున్నాయి. గాంబియా, ఉజ్బెకిస్తాన్ మరియు కామెరూన్ దేశాల్లో పదుల సంఖ్యలో పిల్లల మరణాలకు ఆ టానిక్ లే కారణమైయ్యాయని వరల్డ్ హెల్త్ ఆర్గనైసేషన్ 2022లోనే తేల్చి చెప్పింది.

గాంబియా దేశంలో 2022 మేలో 66 మంది చిన్నారులు ఇండియా ఉత్పత్తి చేసిన దగ్గు మందుల కారణంగా చనిపోయారనే వార్త అప్పట్లో కలకలం రేపింది. ఆయా దేశాలు కొన్ని రకాల టానిక్ లను అప్పుడే బ్యాన్ చేశాయి.

భారతీయ ఫార్మా కంపెనీలకు చెందిన 100కు పైగా దగ్గు సిరప్‌లు క్వాలిటీ టెస్ట్ లో ఫెయిల్ అయ్యాయని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) వెల్లడించింది. ఈ దగ్గు మందుల్లోని కొన్ని శాంపిళ్లలో డైథైలీన్ గ్లైకాల్ (DEG), ఇథిలీన్ గ్లైకాల్ (EG) వంటి విష పదార్థాలు ఉన్నాయని తేలింది. డీఈజీ, ఈజీ, అస్సే, మైక్రో బ్యాక్టీరియా పెరుగుదల, పీహెచ్ వాల్యూ వంటి వాటి కారణంగా ఆయా సిరప్‌ల బ్యాచ్‌లను నాణ్యతా ప్రమాణాలు లేని వాటిగా అధికారులు గుర్తించారు.

CDSCO, రాష్ట్ర ఔషధ నియంత్రణ విభాగాల సహాయంతో ఆయా కంపెనీల సేల్స్, డిస్ట్రిబూషన్ గుర్తించి ప్రొపైలిన్ గ్లైకాల్ పంపిణీదారులను తనిఖీ చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 141 మంది చిన్నారుల మరణాలకు భారత్‌లో ఉత్పత్తి అయిన దగ్గు మందులే కారణమని ఆరోపణలు రావడంతో.. ప్రభుత్వ, ప్రైవేటు ల్యాబ్‌లు దేశవ్యాప్తంగా టెస్టింగ్‌లు చేస్తున్నాయి.

## హైదరాబాద్ రామకృష్ణ మఠంలో స్వర్ణోత్సవ వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస పురుషుల కోసం ఏర్పాటు చేసిన సన్యాసాశ్రమం రామ కృష్ణ మఠం. ప్రభుత్వం గుర్తింపు పొందిన సేవా సంస్థ దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో ఆధ్యాత్మిక సేవలను అందిస్తోన్న హైదరాబాద్ లోని రామ కృష్ణ మఠంలో ఈ ఏడాది జులై 27న స్వర్ణోత్సవాలు జరుగనున్నాయి.



రామకృష్ణ మఠం స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 27న (శనివారం) "భారతదేశం విద్యా విజన్ మరియు విద్యావేత్తల పాత్ర"పై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. సదస్సుకు వివిధ విద్యాసంస్థలకు చెందిన వెయ్యి మందికి పైగా ఉపాధ్యాయులు, పలువురు విద్యావేత్తలు హాజరుకానున్నారని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద తెలిపారు.

ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలంగాణ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్. మూర్తి హాజరుకానున్నారు. ప్రత్యేక ఉపన్యాసం స్వామి ముక్తిదానంద ఇవ్వనున్నారని స్వామి బోధమయానంద తెలిపారు. జూలై 28 (ఆదివారం) హాఫ్-డే %ాజూఅతీఠ్ఋశ్రీ% రిట్రీట్ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు జరగనుంది. స్వర్ణోత్సవ వేడుకల్లో విద్యార్థులు, భక్తులు పాల్గొని మూర్తి త్రయం కృప పొందాలని బోధమయానంద కోరారు.

రామకృష్ణ మఠానికి అనుబంధ సంస్థగా రామకృష్ణ పరమహంస ప్రధాన శిష్యుడు స్వామివికానంద రామకృష్ణ మిషన్ ఏర్పాటు చేశారు. ఈ జంట సంస్థలు ప్రజలకు అనేక సేవలను అందిస్తున్నాయి. విద్య వైద్య సేవలతో పాటు భాషా నైపుణ్యాన్ని పెంపొందించేలా శిక్షణ ఇవ్వడం, ఆధ్యాత్మిక చింతనతో కూడిన పుస్తకాల ప్రచురణ, మానవ వికాస కేంద్రం నిర్వహణ, గ్రామ సంక్షేమం వంటి విభిన్న కార్యక్రమాలతో ప్రజలకు ఎనలేని సేవలందిస్తోంది.

# కిలో ప్లాస్టిక్ ఇస్తే.. ఫుల్ మీల్స్.. ఎక్కడ.. ఎందుకంటే..





**హైదరాబాద్ పెన్ పవర్:**నాలుగు కాలాల పాటు చల్లగా ఉండాలని కొంతమంది అన్నదానం చేస్తుంటారు. చేసిన పాపాలు తీర్చుకోవడానికి కొంతమంది పేదలకు అన్న దానం చేస్తుంటారు. సమాజ సేవలో భాగంగా సంపాదించిన దాంట్లో కొంతమంది పేదలకు, అనాథలకు ఖర్చు పెడుతుంటారు. అయితే.. ఇది మాత్రం అలాంటి స్టోరీ కాదు, ప్రకృతి బాగుండాలని అన్నదానం చేస్తున్నారు..

**ఒక కేజీ ప్లాస్టిక్ ఇస్తే.. ఫుల్ మీల్స్ పెడుతున్నారు.**

కాస్త విచిత్రంగా అనిపించినా .. ఇది నిజం.. చత్తీస్ ఘడ్ లోని అంబికాపూర్ అనే పట్టణంలో ఈ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎవరైనా ఒక కేజీ వేస్ట్ ప్లాస్టిక్ సేకరించి మున్సిపల్ అధికారులకు ఇస్తే వారికి ఫుల్ మీల్స్ పెడుతున్నారు. అరకేజీ వేస్ట్ ఫ్లాస్టిక్ ఇస్తే బ్రేక్ ఫాస్ట్ పెడుతున్నారు. మరి ఆఫ్లాస్టిక్ అంతా ఏం చేస్తున్నారు? అనే డౌటొచ్చిందా? కరిగించి రోడ్డు వేస్తున్నారు. ఛత్తీస్ ఘడ్ లోని సుర్గుణా జిల్లాలో ఉంది అంబికాపూర్ పట్టణం ఇక్కడ దాదాపు రెండు లక్షల జనాభా ఉంది. విస్తీర్ణమేమో చిన్నది. దీంతో ఇక్కడివారు వాడే వస్తువులు వల్ల ప్లాస్టిక్ పేరుకుపోయింది. ఈ సమస్యకు చెక్ పెట్టడానికి మున్సిపాలిటీ వాళ్లు 'యునిక్ గార్బేజ్ కేఫ్ స్కీం ప్రారంభించారు. చెత్త ఏరుకునే వాళ్లు, అనాథలు వారు సేకరించిన ప్లాస్టిక్ వేస్ట్ ను ఈ కేఫ్ లో ఇచ్చేసి పనిగా మున్సిపాలిటీ వారికి కూడా సగం పని బ్రేక్ ఫాస్ట్, లంచ్ కానిచ్చేస్తున్నారు. పనిలో తప్పినట్లయింది. పైగా రోడ్డు వేయడానికి ఇదే ప్లాస్టిక్ వారడం గమనార్హం. సేకరించిన ప్లాస్టిక్ ను 1.7 కేటగిరీలుగా విభజించారు.

పేపర్.. ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ గూడ్స్ ఇలా విడదీస్తున్నారు. ఈ ప్లాస్టిక్ తో ఒక షెల్టర్ ఏర్పాటు చేసి ఇల్లు లేనివారికి ఆశ్రయం కల్పించాలని ఆలోచిస్తున్నారు అధికారులు సిటీ మెయిన్ బస్టాండ్ సమీపంలో ఈ కేఫ్ ఏర్పాటు చేసి మరింత ప్లాస్టిక్ సేకరించాలని చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఐదున్నర లక్షల రూపాయలు ఖర్చు చేశారు అధికారులు. ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద ప్లాస్టిక్ తో రోడ్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనుకుంటున్నారు. వీలైనంత మేరకు రీసైకిల్ చేసి వాడుకునేలా. ...రీసైకిల్ చేయలేనివి కరిగించి రోడ్డుకు ఉపయోగించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే అంబికాపూర్ దేశంలోనే సెకండ్ క్లీ వెస్ట్ సిటీగా పేరు గాంచింది. ఈ ఏడాది గార్బేజ్ ఫ్రీ సిటీ రేటింగ్ జాబితాలో ఐదు స్టార్లు సాధించింది అంబికాపూర్.

# ప్రధాని మోదీ హెచ్చరికతో.. సరిహద్దులో అదనపు బలగాలను మోహరిస్తున్న పాకిస్థాన్

- 23వ పదాతిదళ డివిజన్‌లో అదనపు బలగాలతో భద్రత
- పీవోకేలోని సీనియర్ అధికారులతో మాట్లాడిన పాక్ ఆర్మీ చీఫ్
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఉగ్రవాదంపై దాయాది దేశానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన మోదీ



**హైదరాబాద్ పెన్ పవర్:**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా 'ఉగ్రవాద పోషకులు' అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన స్ట్రాంగ్ వార్నింగ్‌కు దాయాది దేశం పాకిస్థాన్‌ను ఉలిక్కిపడింది. ఆ దేశవ్యాప్తంగా కలవరం కనిపించింది. దీంతో పాక్ ఆర్మీ భారత్ సరిహద్దుకు అదనపు బలగాలను పంపించింది. 23వ పదాతిదళ డివిజన్‌లోని 3-పీవోకే బ్రిగేడ్, 2-పీవోకే బ్రిగేడ్‌లలో అదనపు బలగాలను మోహరించింది. ఈ మేరకు వెనుక సరిహద్దు ప్రాంతాల్లో రక్షణ కోసం అదనపు భద్రతను మోహరించినట్లు వెలుగులోకి వచ్చింది. పాక్ ఆర్మీ చీఫ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని సీనియర్ అధికారులందరితో మాట్లాడినట్టుగా తెలుస్తోంది. మరోవైపు నియంత్రణ రేఖని భారత సైన్యం నిశితంగా పరిశీలిస్తోంది. భారత భూభాగాల్లో దాక్కొని ఉంటారని భావిస్తున్న 55-60 మంది ఉగ్రవాదుల కోసం భారత ఆర్మీ గాలిస్తోంది. ఇటీవల పీవోకేలోని పాక్ ఆర్మీ అధికారులు, స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జి) బోర్డర్ యాక్షన్ టీమ్ సభ్యులతో పాటు ఉగ్రవాదులు ఒకే చోటు ఉన్నట్టు భారత భద్రతా ఏజెన్సీలకు విశ్వసనీయ సమాచారం అందింది. ఇక సరిహద్దు ప్రాంతాల లో అనేక మంది ఉగ్రవాదులతో పాకిస్థాన్ రేంజర్లు కనిపిం చారు. దీంతో ఇండియన్ ఆర్మీ అప్రమత్తమైంది.

**ద్రాస్ నుంచి పాకిస్థాన్‌కు మోదీ హెచ్చరిక**

కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా 'ద్రాస్ వార్ మెమోరియల్' వద్ద కార్గిల్ యుద్ధ అమరవీరులకు మోదీ నివాళులు అర్పించారు. " ఉగ్రవాదంలో ఆరితేరిన వారు నా గొంతును నేరుగా వినగలిగే ప్రదేశం నుంచి మాట్లాడుతు న్నాను. దుర్మార్గపు ఉద్దేశాలు ఎప్పటికీ ఫలించబోవని ఈ ఉగ్రవాద పోషకులకు నేను చెప్పాలనుకుం టున్నాను. మా సైనికులు తీవ్రవాదాన్ని అణిచివే స్తారు. లడఖ్ అయినా, జమ్మూ కాశ్మీర్ అయినా అభివృద్ధి పథంలో వచ్చే ప్రతి సవాలునూ భారత్ ఓడిస్తుంది" అని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. దుష్ట విధానాలు ఎప్పటికీ విజయవంతం కాబోవని మోదీ గట్టి సందేశాన్ని ఇచ్చారు. పాకిస్థాన్ చరిత్ర నుంచి ఏమీ నేర్చుకోలేదని మోదీ విమర్శించారు.

# మానవత్వం మరిచిన కొడుకులు.. బుక్కెడు బువ్వకోసం వృద్ధురాలి పోరాటం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆ ఇద్దరు కొడుకులు పుట్టినప్పుడు ఎంతో గర్వించింది. అల్లారుముద్దుగా సాకింది. పెంచి పెద్ద చేసింది. విద్యాబుద్ధులు చెప్పించింది. వారికి మంచి బతుకునిచ్చింది.. కానీ తన జీవిత చివరి రోజుల్లో ఇలా కనీసం తిండి పెట్టకుండా హింసిస్తారని మాత్రం ఊహించలేదు..పండు ముసలి.. తిండికి లేదని కాదు.. కోట్లలో ఆస్తులు న్నాయి.. అయినా కన్న తల్లికి బుక్కెడు బువ్వ పెట్టేందు ఆ కొడుకులకు చేతులు రావడంలేదు.. కోట్ల విలువైన ఆస్తులను రాయించుకున్నాడు.. ఆస్తుల వివాదంతో కని, పెంచి న తల్లికి తిండిపెడ్డకుండా రోడ్డున పడేశారు.. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్ల నర్సమ్మ "బుక్కెడు బువ్వ పెట్టించండి నాయ నా" అని ఆర్డీవో ను వేడుకుంటున్న దృశ్యాలు చూసేవారిని కంట తడి పెట్టించాయి..

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్ల నర్సమ్మకు ఇద్దరు కొడుకులు..ఇద్దరు బిడ్డలు.. నర్సమ్మకు కోట్ల విలువ చేసే 8 ఎకరాల భూమి ఉంది.. అయితే తన ఇద్దరు కొడుకులు, కోడళ్లు ఆస్తిని వారి పేరున రాయించుకుని.. తిండిపెట్టకుండా తనను రోడ్డున పడేశారని ఆవేదన చెందుతోంది. తనకు న్యా యం చేయాలని జగిత్యాల ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది. బుక్కెడు బువ్వ పెట్టించండి నాయనా అంటూ కంట నీరు పెడుతోంది. స్పందించిన ఆర్డీవో నర్సమ్మ కుమా రులకు నోటీసులిచ్చి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. టెక్ యుగంలో కూడా ఇలాంటి కొడుకులు ఉన్నారా అని ఈ విషయం తెలిసిన వారందరూ ఆశ్చర్య పోతున్నారు.

# కారు భీభత్సం.. బైక్ ను ఢీకొట్టి బోల్తా.. స్పాట్‌లోనే ఇద్దరు మృతి




**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లాలో కారు బీభత్సం సృష్టించింది. అతి వేగంతో కారు బైక్ ను ఢీకొట్టి బోల్తా పడింది. బైక్ ను ఢీకొట్టిన తర్వాత డివైడర్ దాటి అవతలి వైపు నుంచి వెళ్తున్న బస్సును ఢీకొట్టబోగా.. బస్సు డ్రైవర్ అప్రమత్తతతో పొదల్లోకి మళ్ళించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. బైక్ పై వెళ్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ తో సహా 10మంది ప్రయాణికులతకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆస్పత్రికి తరలించారు. శామీర్ పేట్ మండలంలోని జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాల్ గాడి మలక్ పేటలో జాతీయ రహదారిపై ఈ ఘటన జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టు మార్టమ్ కు తరలించారు.

## బీరు తాగే వారిని ఎక్కువుగా దోమలు కుడతాయట..



**హైదరాబాద్ పెన్ పవర్:**దోమకాటుకు సైన్స్ కు సంబంధం ఉందని మీకు తెలుసా.? డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రమాదకరమైన వ్యాధులను వ్యాప్తి చేస్తే దోమలను ఎవరిని పడితే వారికి కుట్టవు. ఒక దోమ మనల్ని కుడుతుంది అంటే అందుకు ఒక రీజన్ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో చేసిన ఓ సర్వేలో బీరు తాగే వారు ఎక్కువుగా దోమకాటుకు బాధపడతారని తేలింది. దోమ .. ఈ పేరు వింటేనే జనాలు భయపడతారు. ఇది కాటేసిందంటే ఎంత ప్రమాదమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మరీ ముఖ్యంగా దోమకాటు వల్ల వచ్చే డెంగ్యూ మనిషిని కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా చేరు వేసే సంఘటనలు ఉన్నాయి. అందుకే దోమ కాటుకు గురి కాకుండా ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటుంటారు. కాయిల్స్ మొదలు లిక్విడ్స్ వరకు దోమలను తరిమికొట్టేందుకు ఉపయోగిస్తుంటారు. అయితే ఓ అధ్యయనంలో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. బీరు సేవించే వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉందని తేలింది. అమెరికాలోని న్యూ మెక్సికో స్టేట్ యూనివర్శిటీలోని పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ ఖుబ్‌చందానీ చేసిన సర్వేలో తేలింది. దోమలు మనుషుల వైపు ఆకర్షితులవడానికి చాలా కారణాలున్నాయన్నారు. ముఖ్యంగా శరీర వాసన, చర్మం ఉష్ణోగ్రతతో పాటు శరీరం నుంచి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్, ఆల్కహాల్ కూడా కారణమవుతుందని తెలిపారు.మొత్తం 3 వేల 500 కంటే ఎక్కువ జాతుల దోమలు ఉన్నాయి. అయితే మనిషిని కేవలం ఆడ దోమ మాత్రమే కుడుతుంది. దీనికి కారణం ఆడ దోమలకు వాటి గుడ్లకు ప్రోటీన్ అవసరం ఉంటుంది. మనిషి రక్తం నుంచి దోమలకు ఈ ప్రోటీన్ లభిస్తుంది. ఇక ఏ బ్లడ్ గ్రూప్ ఉన్న వారిని దోమలు తక్కువగా కుడుతాయని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే ఓ బ్లెడ్ గ్రూప్ ఉన్న వారిని ఎక్కువగా కుడుతాయి. అంతేకాకుండా బీరు తాగే వారికి కూడా దోమలు ఎక్కువగా కుడుతాయని తాజా అధ్యయనంలో తేలింది. ఇదండీ దోమ కుట్టడం వెనకాల ఉన్నఅసలు అర్థం.

## కూకట్‌పల్లిలో ప్రమాదం.. రన్నింగ్‌లో ఉన్న కారులో మంటలు..



**హైదరాబాద్ పెన్ పవర్:**కూకట్ పల్లి పరిధిలోని కైతలాపూర్ లో రన్నింగ్ ఉన్న కారు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కైతలాపూర్ నుంచి మూసాపేట్ వెళ్తున్న ట్రావెల్స్ కు చెందిన షిఫ్ట్ డిజైర్ టూర్ కారు (TS17U1039) లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల అంటుకున్నాయి. గమనించిన కారు డ్రైవర్ , యజమాని సుధాకర్ అలర్ట్ అయి రోడ్డు పక్కకు నిలిపాడు. స్థానికులు స్పందించే లోపే కారు పూర్తిగా కాలిపోయింది. ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కారు యజమాని సుధాకర్ నిజామాబాద్ జిల్లా పిట్లం ప్రాంతం నుంచి నగరానికి వచ్చా ట్రావెల్స్ లో వాహనాన్ని నడుపుతున్నాడు.. కారు కాలిపోవడంతో ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు.

# ఇవి తిన్నారా.. మీ వయస్సు పదేళ్లు తగ్గిపోతది..




**హైదరాబాద్ పెన్ పవర్:**యవ్వనంగా ఉండాలని ఇప్పుడూ అందరు కోరుకుంటున్నారు. చాలా రకాల ఆయిల్స్, క్రీమ్స్ వాడుతుంటారు. కానీ యవ్వనంగా కనిపించాలంటే మేకప్, క్రీమ్స్ వంటివి కాకుండా సహజ సౌందర్యాన్ని పొందడానికి కొన్ని మార్గాలు ఉంటాయి. కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు, పండ్లు చర్మాన్ని 10 సంవత్సరాల కంటే యవ్వనంగా ఉంచేలా తయారుచేస్తుంది. అయితే ఆ ఆహార పదార్థాల వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మగవారు, ఆడవారు అనే తేడా లేకుండా తాము యవ్వనంగా, ఫిట్ గా, వయసు పెరుగుతున్నా కూడా అందంగా, చిన్న వయసుగానే కనిపించాలని ఆశిస్తున్నారు. ఈ తరుణంలో చాలా రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. చర్మాన్ని సంరక్షించుకునేందుకు మార్కెట్లో లభించే రకరకాల ప్రొడక్ట్స్‌ను వాడుతున్నారు. ముఖంపై మచ్చలు, మొటిమలు, వృద్ధాప్య సంకేతాలు, ముడతలు వంటివి త్వరగా రాకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. తరచూ సమతుల ఆహారం తీసుకోవడం. పండ్లు తినడం వంటివి చేయడం వల్ల చర్మం తరచూ కాంతివంతంగా ఉంటుంది.ఆరోగ్యంతో పాటు, చర్మం అందంగా మెరిసిపోవాలని ఆశపడుతుంటారు. ఇలా కేవలం ఆడవారు మాత్రమే కాదు, మగవాళ్లలో కూడా ఇలా ఉండాలనే పోటీ పెరిగిపోయింది. అయితే తరచూ కొన్ని ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఏకంగా 10 సంవత్సరాల వయస్సు తక్కువగా కనిపిస్తారు.

**నెయ్యి:**తరచూ ఆహారంలో భాగంగా నెయ్యిని తీసుకోవడం వల్ల చర్మాన్ని డిటాక్స్ చేసి ముఖంపై గ్లో పెంచుతుంది. అంతేకాదు ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గిస్తుంది. అందువల్ల రోజుకు 1 స్పూన్ నెయ్యిని తీసుకోవడం మంచిది.

**బ్లూబెర్రీస్:**బ్లూబెర్రీస్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఈలు యాంటీ ఏజింగ్‌గా పని చేస్తాయి.

ఆకు కూరలు:ఆహారంలో భాగంగా ఎక్కువ శాతం ఆకుకూరలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఆకుకూరలను తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు తగ్గించుకోవచ్చు. వీటిలో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ వంటివి చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు సహాయపడతాయి.

**అవకాడో:**పండ్లలో ఖరీదైన పండైన అవకాడోతో చర్మానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవకాడోలో ఉండే విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, విటమిన్ ఈ, బి,ఏ వంటివి యాంటీ ఏజింగ్ లక్షణాలుగా పని చేసి తక్కువ వయసున్న వారిలా కనిపించేలా చేస్తాయి.

# హ్యాట్సాఫ్ డ్రైవరన్నా..చనిపోతూ కూడా 20 మంది పిల్లలను కాపాడారు




**హైదరాబాద్ పెన్ పవర్:**సడెన్ హార్ట్ అటాక్.. భరించలేని గుండె నొప్పి.. ప్రాణాలు పైపైకి ఎగిరిపోతున్నట్లు అనిపిస్తుంది.. అయినా బాధ్యతను మరువలేదు.. పసిపిల్లలు అతని కళ్లలో మెదలారు. ఎలాగైనా కాపాడాలనుకున్నాడు.. పంటి బిగువున బస్సు నడిపాడు.. సురక్షితంగా పక్కకు నిలిపాడు. చివరికి తాను మాత్రం ప్రాణాలొదిలాడు.. గుండెను కదిలించే ఘటన.. ఓ స్కూల్ బస్సు డ్రైవర్.. తన ప్రాణం పోతున్నా 20 మంది పిల్లల ప్రాణాలు కాపాడిన సంఘటన తమిళనాడులో జరిగింది. తమిళనాడుకు చెందిన సోమలైయప్పన్(49) అనే స్కూల్ బస్సు డ్రైవర్ తాను చనిపోతూ కూడా 20 మంది పిల్లల ప్రాణాలను రక్షించాడు. బస్సు నడుపుతున్న సోమలయప్పన్ కు రన్నింగ్ ఉండగానే హార్ట్ అటాక్ వచ్చింది. ఓ వైపు తీవ్రమైన గుండె నొప్పి బాధిస్తున్నా.. తన బాధ్యత మాత్రం మరిచిపోలేదు.. తాను స్టీరింగ్ వదిలేస్తే బస్సులో ఉన్న 20 మంది పసిపిల్లల ప్రాణాలు పోతాయి.. అది గ్రహించిన డ్రైవర్ సోమలయప్పన్ ప్రాణాలు పోతున్నా సరే.. పంటి బిగువున బస్సు నడిపి సురక్షితంగా పక్కకు నిలిపాడు.. కొద్ది సేపటికే అతను ప్రాణాలు వదిలాడు.ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు.. సోమలయప్పన్ ను ఘనంగా నివాళులర్పిస్తున్నారు. 20 మంది విద్యార్థుల జీవితాలను ప్రమాదం నుంచి బయటపడేసిన అతని ధైర్యం, నిస్వార్థ చర్యకు..“సోమలయప్పన్ నిజమైన హీరో అని నివాళులర్పించారు. సోమలయప్పన్ లాంటి వారు నూటికో కోటికో ఒక్కరుంటారని నెటిజన్లు గుర్తు చేసుకుంటున్నారు. మృతి చెందిన డ్రైవర్ సోమలయప్పన్ నిస్వార్థ సేవకు తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం చలించిపోయారు. సోమలయప్పన్ కు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.